క్లుప్తంగా

క్యాలెండర్ల ఆవిష్కరణ



డైరీలను ఆవిష్కరిస్తున్న భట్టి విక్రమార్క

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ అసోసియేషన్ అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్, సెక్రెటరీ మల్లికార్జున రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రామకృష్ణ, రాంబాబు, శివకుమార్, వేల్పుల శ్రీనివాస్, నవీన్ కుమార్, రమణ ఉన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బౌద్ధ మహాసభ క్యాలెండర్లను ఖమ్మం జడ్పీసెంటర్‌లో ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బసవయ్య, జిల్లా అధ్యక్షులు పెద్దపాక వెంకట్, నాయకులు కోట ప్రసాద్, లింగాల రవికుమార్, గద్దల చంద్రయ్య, సీతారాములు, శ్యాంబాబు, వెంకట్, దామోదర్, బండి రవి, బుర్ర నవీన్, దామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మంవన్‌టౌన్: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన 84 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల 78 వేల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, బెల్లం శ్రీనివాస్, వనవాసం నరేందర్‌రెడ్డి, శివరామకృష్ణ, కొప్పుల అశోక్, ఉప్పునూతల నాగేశ్వరరావు, అరవింద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, విక్రమ్ రెడ్డి, చీమ్లా, సాగర్, రవి పాల్గొన్నారు.

రఘునాథపాలెం: మండలంలోని పువ్వాడ నగర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాలకు అందించారు. కాంగ్రెస్ మండల అడ్‌హక్ కమిటీ సభ్యులు భూక్యా బాలాజీ, ధరావత్ రామ్మూర్తి, గ్రామ అధ్యక్షులు షేక్ సిద్దిక్, నూతన్ ప్రసాద్ ఉన్నారు.

టీఎన్జీవోస్ కమిటీకి అభినందనలు

ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైన గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదన శ్రీనివాసరావు, కమిటీ సభ్యులను పలు ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రా రమేష్, పెద్దినేని రాధాకృష్ణ. ఏలూరి కోనార్, రాధికారెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, నాయకులు రాయల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావును టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కలవగా ఆయన అభినందించారు.

నిధులను దళితవాడలకు ఖర్చు చేయాలి

నేలకొండపల్లి: సబ్‌ప్లాన్ నిధులను దళిత వాడల అభివృద్ధికే ఖర్చు చేయాలని కెవీపీఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భాస్కర్‌రావు, కార్యదర్శిగా స్టాలిన్, ఉపాధ్యక్షుడిగా నరేందర్ లతో పాటు 14 మంది తో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, లచ్చయ్య, బొడ్డు మధు, రమేష్, బొడ్డు వేణు, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కామేపల్లి: కొత్తలింగాలలో కామేపల్లి మండల యూనిట్ ఆఫ్ మాల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉల్లోజి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా దారా బెంజిమెన్, గౌరవ అధ్యక్షుడిగా ఆంతోటి అచ్చయ్య, ఉపాధ్యక్షులుగా కన్నమాల వెంకన్న, దారా సుందర్‌రావు, కృష్ణంరాజు, ఉబ్బని నాగార్జున, కోశాధికారిగా కల్లేపల్లి అన్వేష్, సహాయ కార్యదర్శులుగా మాలెపోలు గోపికృష్ణ, బుయ్యాని వినయ్‌కుమార్, తలారి శ్యాముల్, మంచాల వెంకన్న, ప్రచార కార్యదర్శి కాసిమళ్ల కళ్యాణ చక్రవర్తి, కార్యవర్గ సభ్యులు గోరింట్ల రాములు, గుండ్ల రమేశ్, అల్లి రాజేశ్, కొర్లపాటి బాలరాజు ఎన్నుకున్నారు.

ఘనంగా నగర సంకీర్తన

కామేపల్లి: మండలంలోని టేకులతండ గ్రామంలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి నగర సంకీర్తన, జ్యోతి కార్యక్రమాన్ని తిరుపతమ్మతల్లి మాలధారులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు తిరుపతమ్మతల్లి దేవాలయ ప్రధాన అర్చకులు మర్రెబోయిన సూరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. గురుస్వామి రాంబాబు, కృష్ణ, రామారావు, పవన్, నరేశ్, వంశీయాదవ్ పాల్గొన్నారు.

పెచ్చుమీరుతున్న గ్యాంగ్‌వార్

- వర్గాలుగా విడిపోయి ఘర్షణ
- పెరుగుతున్న భాయ్‌ల సంస్కృతి
- రోడ్డుపైనే పుట్టినరోజు వేడుకలు



ఖమ్మంక్రైం: కొంతకాలంగా ఖమ్మంలో గ్యాంగ్‌వార్ నడుస్తోంది. యువకులు వర్గాలుగా విడిపోయి రోడ్డు మీదనే ఘర్షణ పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. పోలీసులు అన్నా భయం లేకుండా తమను ఎవరు ఏం చేయలేరనే ధీమాతో తమ వెనుక రాజకీయ నాయకుల అండ ఉందనే ధోరణితో ప్రవర్తిస్తున్నారు. ఇటీవల నగరంలోని గట్టయ్యసెంటర్‌లో జరిగిన యువకుల మధ్య ఘర్షణ ఒక్కసారిగా స్థానికులను కలవర పాటుకు గురిచేసింది. పోలీసులు కనుక సమయానికి రాకపోతే జరగరానిది జరిగేదని ప్రత్యక్షసాక్ష్యులు చెబుతున్నారు.

ప్రజల్లో భయాందోళన..

రోడ్లపై పుట్టినరోజు వేడుకలు జరుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని పోలీసులు చెబుతున్నా కూడా ఎవరు లెక్క చేయడం లేదని, పైగా పోలీసులు చూస్తుండగానే పుట్టినరోజు వేడుకలు చేసుకుంటూ మద్యం మత్తులో ఉండి బాణాసంచా కాల్చటం, కేక్‌లు ఒకరిపై ఒకరు వేసుకుంటూ బైకులపై తిరుగుతున్నారు. డీజేల సౌండ్‌తో ఆయా ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పోలీస్ ఒక పక్క పెట్రోలింగ్ చేస్తున్నా భయంలేకుండా ప్రవర్తిస్తున్నారనే విమర్శలు వినపడుతున్నాయి.

పుట్టుకొస్తున్న భాయ్‌లు..

ఖమ్మంలో భాయ్‌ల సంస్కృతి పెరుగుతున్నదనే చెప్పవచ్చు. కొంతమంది తమకు పేరు వచ్చేందుకు గాను కొంతమంది యువకులకు సొంతంగా డబ్బు ఖర్చుపెట్టి మద్యాన్ని తాగిస్తూ, బిర్యానీ పొట్లాలు ఇస్తూ ఫలానా భాయ్ ఫ్యాన్స్ అంటూ ఫ్లెక్సీలు కట్టించటం, అదేవిధంగా తమ పుట్టినరోజు వేడుకలను అట్టహాసంగా నిర్వహించటంలాంటివి చేస్తున్నారు. దీంతో వీరి చుట్టూ ఉన్న యువకులు కేరింతలు కొడుతూ రోడ్డుపై వెళ్తున్న పాదాచారులు, వాహనాదారులను ఇబ్బందులకు గుర్తిచేస్తున్నారు. ఇదేంటని అడిగితేచాలు మీదపడి కొడుతున్నారు.

వర్గాలుగా విడిపోయి..

నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో ప్రైవేట్ కళాశాలు ఉన్నాయి. వాటిలో చదువుకోడానికి ఇక్కడి ప్రాంతాలే వారేకాక, ఇతర ప్రాంతాల నుంచి సైతం వచ్చి గదులు అద్దెకు తీసుకొంటూ ఉంటున్నారు. అదేవిధంగా ఆటోలు నడపడం దగ్గర నుంచి ఇతర పనులు చేయటకోసం సైతం చాలామంది యువకులు ఖమ్మం వచ్చి జీవన విధానం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా కళాశాలలో గొడవలు మొదలై అది కాస్తా గ్యాంగ్‌లుగా విడిపోయి ఘర్షణ పడుతున్నారు. కొంతమంది యువకులు రాజకీయ నాయకులతో తిరుగుతూ తమ నాయకున్ని ఎవరైనా విమర్శిస్తే చాలు గ్రూపులుగా ఏర్పడి కర్రలు, కత్తులతో సైతం దాడులు చేసుకుంటున్నారు. రాజకీయ నాయకులు సైతం తమ స్వార్థానికి వారిని వాడుకుంటున్నారనే విషయం తెలియని వీరు చదువుకోసమో, పనికోసమో వచ్చి గొడవలు పడుతూ తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారు.

పట్టించుకోని పోలీసులు.

నగరంలో ఘర్షణలు, రోడ్డుపై పుట్టినరోజు వేడుకలు నిర్వహించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నా పోలీసులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే రోడ్లపై ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న అకతాయిలను స్టేషన్ తీసుకుని రాగానే రాజకీయ నాయకుల దగ్గర నుంచి ఫోన్లతోపాటు స్టేషన్‌కు వచ్చి మరి వారిపై వత్తాసు పలుకుతూ ఉండటంతో యువకులు మరింత రెచ్చిపోతున్నారని దీంతో పోలీసులంటే ,పోలీస్‌స్టేషన్‌అంటే భయం లేకుండా పోయిందని పలువరు చర్చించుకుంటున్నారు. అయితే గతంలో జరిగిన ఘటనల దృష్ట్యా పోలీసులు చర్యలు కఠినంగా తీసుకోకపోతే రానురాను రౌడీయిజం, ఘర్షణలు, హత్యలకు దారితీసే అవకాశం కూడా ఉందని వెంటనే పోలీసులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు

శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదు..



రోడ్లపై ఘర్షణలు పడుతూ, పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించే వారిపై ఉక్కుపాదం మోపుతాం. ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారు ఎవరైనా, ఎంతటి వారైనా వదిలిపెట్టేదిలేదు. అదేవిధంగా రోడ్లపై పెద్దసౌండ్లతో సౌండ్ పొల్యూషన్‌కు కారణమయ్యే డీజేలను సీజ్ చేయటంతోపాటు వాటి నిర్వాహకులపై కేసు నమోదు చేస్తాం. రోడ్లపై ఘర్షణలు పడుతున్నా, పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నా వెంటనే డయల్ 100కు, లేదా స్థానిక పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలి.

– రమణమూర్తి, నగరం ఏసీపీ

తపాలా ఉద్యోగులపై పనిభారం



మాట్లాడుతున్న జయరాజు

ఖమ్మంగాంధీచౌక్: కనీస సౌకర్యాలు కల్పించకుండా తపలాలా ఉద్యోగులపై పనిభారం మోతున్నారని ఏఐజీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి బండి జయరాజు అన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఏఐజీడీఎస్‌యూ వార్షిక మహాసభ ఆదివారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో యడ్లపల్లి పట్టాభిరామయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. జీడీఎస్‌లకు కల్పించిన పనివేళలకు మించి తపాలాశాఖ పనిభారం మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ఏఐజీడీస్‌యూ అధ్యక్షుడిగా షేక్ మౌలాలి, కార్యదర్శిగా ఎండీ.ఖాజా మోహినుద్దీన్, కోశాధికారిగా వి.మహేష్‌లతో పాటు గౌరవ అధ్యక్షులుగా లెనిన్ శ్రీనివాస్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పి రామారావు, శేషగిరి రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు లెనిన్ శ్రీనివాస్, మహ్మద్, వెంకట రెడ్డి, మహేందర్, ఖాన్, యల్లారావు, సుభాస్ మౌలాలి, భట్టార్, సాగర్, వెంకట కృష్ణ పాల్గొన్నారు.

ఐకమత్యంతో అభివృద్ధికి పాటుపడాలి

ఖమ్మం మామిళ్లగూడెం: గౌడులంతా ఐకమత్యంతో సంఘాలు వేరైనా కుల అభివృద్ధికి పాటుపడాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కోశాధికారి వంగా రవిశంకర్ గౌడ్, సీనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతలపాటి వెంకటేశ్వరరావు గౌడ్ కోరారు. తెలంగాణ గౌడ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం ఖమ్మంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ముఖ్య సలహాదారులు డాక్టర్ బోలికొండ శ్రీనివాసరావు, మార్కం లింగయ్య, గోపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ తాళ్లపల్లి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, నాయకులు వెంకన్న, డాక్టర్లు మారుతి బాబు, జడల రణధీర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీ చిత్తలూరి నర్సయ్య, నగర గౌరవ అధ్యక్షుడు బొల్లికొండ దర్గయ్య, కత్తి చంద్రశేఖర్, కత్తి ఉమామహేశ్వర్ రావు, వాసు, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, శామకూరి సురేంద్రనాథ్, శంకర్, నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్లు వితరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షుడు జె.ఉపేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం ఖమ్మంలో వృద్ధులకు పండ్లతో పాటు దుప్పట్లను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ పంపిణీ చేశారు. కార్యదర్శి సాదినేని జనార్దన్ రావు, జి.సూర్యప్రకాష్ రావు, కోశాధికారి కొత్త సత్యనారాయణ రెడ్డి, ఎం.శ్రీహరి, కేదాసు నరసయ్య, జె.ఉపేందర్ రెడ్డి, జిల్లా వెంకటేశ్వర్లు, తాత రాఘవయ్య, వేగినాటి లక్ష్మయ్య, వినయ్, మోహన్ రావు, సుధాకర్ రావు, గంట ఉప్పలయ్య, సాయికుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

నేలకొండపల్లి: ఎన్టీఆర్, జీవీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మండలంలోని ఆచార్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులను సేవా సమితి ప్రతినిధులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు... సేవా సమితి ఆధ్వర్యంలో మారుమూలలో కూడా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గురిజాల వెంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్, పసుపులేటి సతీష్, సత్యాల గోపి, పార్థు, పసుపులేటి శివ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత కల్పించాలి



ప్రదర్శన నిర్వహిస్తున్న సంఘం నాయకులు

నేలకొండపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కుమ్మర్లకు ప్రాధాన్యత కల్పించాలని సంఘం మండల అధ్యక్షురాలు కొలిపాక నాగమణి కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కొలిపాక వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ తిగుళ్ల అనిల్, కోశాధికారి జీ.ఉపేందర్, కార్యదర్శి తిగుళ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనపై ప్రచారం చేయాలి



మాట్లాడుతున్న హనుమంతరావు

రఘునాథపాలెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలపై ప్రజాపాలన తీరును గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు అన్నారు. ఆదివారం రఘునాథపాలెం కాంగ్రెస్ మండల అడ్‌హక్ కమిటీ కన్వీనర్ వాంకుడోత్ దీప్లా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంతోపాటు, మండలంలో జరిగిన అభివృద్ధి కార్యాక్రమాలను గ్రామాల్లో ప్రతి గడకు వివరించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా కాంగ్రెస్‌ను గెలిపించుకోవడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం సొసైటీ చైర్మన్ తాతా రఘురాం, ఆత్మకమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, అడహక్ కమిటీ సభ్యులు రెంటాల ప్రసాద్, వెంకన్న, ధరావత్ రామ్మూర్తి నాయక్, భూక్యా బాలాజీ నాయక్, చెరుకూరి పూర్ణచంద్రరావు, కేలోత్ దేవ్‌సింగ్ నాయక్, కుటుంబాక సీతారాం పాల్గొన్నారు.

నివాళి..



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, తదితరులు

ఖమ్మం రూరల్: మండలంలోని బారుగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్డె శ్రీనివాసరావు దశదిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు ఆదివారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, బండి సతీష్, తాతా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పాపాయిగూడెంలో మరణించిన సీపీఎం మండల కమిటీ సభ్యుడు రేపాకుల వెంకన్న మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ కార్యదర్శి బండి రమేష్, నాయకులు బషీరుద్దీన్, ప్రసాద్, కొమ్ము శ్రీను, నరసయ్య, పద్మనాభల సుధాకర్, వెంకట్రావు, రమేష్, స్వామి, సోమన్న, బాబురావు, ఉమేష్ రాజు, ప్రసాద్, ఇజ్రాయిల్ ఉన్నారు.

రేపటి నుంచి గ్రామసభలు

కామేపల్లి/ నేలకొండపల్లి/ రఘునాథపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల సర్వేలో భాగంగా మంగళవారం నుంచి ఆయా గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్టు మండలాల అధికారులు ఆదివారం తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పంచాయతీల ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామ సభలు జరగనున్నాయని, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కేఎంసీలో..

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం ప్రకటించిన రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను కేఎంసీ అధికారులు షెడ్యూల్ ప్రకారం నిర్వసిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన జాబితా ప్రకారం సర్వే చేయించిన అధికారులు ఈ నెల 21 నుంచి 23 వరకు వార్డు సభలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. డివిజన్ల వారీగా వార్డు సభలు నిర్వహించే వేదికలను ఖరారు చేశారు. ఆయా డివిజన్లలో ఉండే ప్రజలు వార్డు సభల్లో పాల్గొనేలా సమాచారాన్ని చేరవేస్తున్నారు. ఇక సర్వేలో తమ పేర్లు రాలేదని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కావాలనే వారి నుండి కొత్తగా ఈ సభల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మం సహకారనగర్: మువ్వా పద్మావతి రంగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న యువ కళోత్సవ్–2025 పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండర్, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ కళోత్సవ్‌లో 6–10వ తరగతుల విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన, వక్తృత్వ, పాటలు, బృంద నృత్యాలు, 1 నుంచి 5వ తరగతుల విద్యార్థులకు వేషధారణ పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 8885235231, 9573410452 నంబర్లను సంప్రదించాలన్నారు. కన్వీనర్ ఆర్ఎస్ ప్రసాద్, ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా అధ్యక్షులు జీ.కాంతారావు, నాయకులు జాఫర్ మతిన్, కో ఆర్డినేటర్ యశ్వంత్, రమణ ఉన్నారు.

రోడ్డుపై వ్యాపారాలు వద్దు..

- కమిషనర్ అభిషేక్ అగస్త్య



ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అభిషేక్ అగస్త్య

ఖమ్మంఅర్బన్: రోడ్లపై పండ్లు, కూరగాయల వ్యాపారాలు కాకుండా ప్రభుత్వం ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన వీధి వ్యాపారుల ప్రాంగణాల్లో అమ్మకాలు చేసి ప్రమాదాలు నివారణతో పాటు, ఆరోగ్యాలు సైతం దెబ్బతినకుండా ఉంటాయని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య వ్యాపారులకు సూచించారు. ఆదివారం నగరంలోని రోటరీనగర్‌లోని వీధి వ్యాపారం ప్రాంగణాన్ని అసిస్టెంట్ కమిషనర్ షఫీ, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. లక్షలాది రూపాయలతో నిర్మించి ప్రజలకు, వ్యాపారులకు అనువుగా ఉండే ప్రాంగణంలోనే అమ్మకాలు జరుపుకోవాలని ఆ విధంగా వారికి అవగాహన కల్పించి రోడ్లపై వ్యాపారాలు పూర్తిగా నిర్మూలించాలన్నారు. రోటరీనగర్ పరిసరాల్లో రోడ్డు మీద అమ్ముతున్నటు వంటి కూరగాయలు, పండ్ల వ్యాపారులను రోడ్డు మీద అమ్మకుండా మరల మార్కెట్ ఓపెన్ చేసి అందులో అమ్మేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

హామీలు వెంటనే అమలు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు శ్రీకాంత్

ఖమ్మం మామిళ్లగూడెం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం వర్తక సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేసి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ వేలకోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నారని విమర్శించారు. యూనియన్ సంఘాలు పెట్టనీయకుండా సమ్మెలు చేయకుండా వాళ్ల హక్కుల సాధనకు పోరాటాలు చేయకుండా, రైతుల మీద కార్మికుల మీద దమనకాండ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, జిల్లా అధ్యక్షుడు కళ్యాణ వెంకటేశ్వరరావు, నాయకులు శ్రీనివాసరావు, వై.విక్రం, సత్యనారాయణ, జబ్బర్, మీరా, తిరుపతిరావు, రమ్య, బండారు యాకయ్య, బోడ పట్ల సుదర్శన్, నవీన్ రెడ్డి, ఉపేందర్, నాగులమీరా, కార్పొరేటర్లు వెంకట్రావు, ఎర్ర గోపి, మల్లికార్జున్, పత్తిపాక నాగ సులోచన తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తలపెట్టిన చలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవయాత్రకు ఆదివారం ఖమ్మం నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతీ ఉద్యమకారుడికి 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని, గృహ నిర్మాణానికి రూ.10 లక్షలు సాయం చేస్తానని ప్రకటించిందని ఇప్పుడు ఏ ప్రజా ప్రతినిధి ప్రస్తావించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, వెంకటేశ్వరావు, శ్రీనివాస్ నాయక్, ఉమా యాదవ్, వరలక్ష్మి, ఆశీర్వాదం, గోపయ్య గౌడ్, యాకూబ్, జగదీష్, సతీష్, రాజేంద్ర నాయక్, నాగేశ్వరరావు, భాస్కర్, మంజూరు, అనంతలక్ష్మి, స్వరూప, ధనలక్ష్మి, జయ, యాకలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ వ్యాఖ్యలు అభ్యంతరకరం



మాట్లాడుతున్న దొబ్బల సౌజన్య

ఖమ్మంవన్‌టౌన్: మహిళలల ఎదుగుదలను ఎమ్మెల్సీ తాతా మధు ఓర్వలేకపోతున్నారని, మహిళల పట్ల ఆయన చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అన్నారు. స్థానిక డీసీసీ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడారు. మల్లు నందినిపై మధు విమర్శలు చేయడం తగదన్నారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ నందిని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను సామాన్య కార్యకర్తలు సైతం పంచుతున్నారని, నందిని పంపిణీ చేయడంలో తప్పేముందని అన్నారు. ఆమె వెంట ఏలూరి రజని, బలుసు లక్ష్మీ, బిక్కసాని స్వరూప, గుంటి భవానీ, చంద్రకళ, రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక ఉన్నారు.

గుంతలు పూడ్చివేత



గుంతలను పూడ్చుతున్న దృశ్యం

కామేపల్లి: ముచ్చర్ల క్రాస్ రోడ్డు– ఏన్కూర్ బీటీ రోడ్డులో గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో మద్దులపల్లి గ్రామానికి చెందిన ఆదేర్ల లక్ష్మీనారాయణ ఆదివారం జేసీబీతో గుంతలను పూడ్చివేశారు. ఈ మేరకు లక్ష్మీనారాయణను వాహనదారులు, గ్రామస్తులు అభినందించారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులు



మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణ

తిరుమలాయపాలెం: అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతుందని జనవరి 26న రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమవుతుందని తహసీల్దార్ పీవీ.రామకృష్ణ తెలిపారు. మండల ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు తిరుమలాయపాలెం తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సీతారాంరెడ్డి, డి.టి నర్సింహారావు, ఆర్.ఐ వీరయ్య పాల్గొన్నారు.

హెల్ప్‌డెస్క్‌ల్లో దరఖాస్తులు అందించండి

నేలకొండపల్లి: సంక్షేమ పథకాలకు సంబంధించిన జాబితాలో పేర్లు రాని వారు గ్రామసభలో వద్ద ఏర్పాటు చేయనున్న హెల్ప్‌డెస్క్‌ల్లో దరఖాస్తులు అందించాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ జె.మానిక్‌రావ్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్‌రావు, బీ.రవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

నేలకొండపల్లి: వచ్చే నెల 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు.. లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ పొట్టపింజర బాలస్వామి పిలుపునిచ్చారు. సభ విజయవంతం కోసం ఆదివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ తక్షణమే అమలు చేయాలన్నారు. మండల ఇన్‌చార్జ్ తోళ్ల సురేష్, మండల అధ్యక్షుడు మాదాసు వెంకన్న, తోళ్ల వెంకన్న, భరణి, వడ్లమూడి హనుమంతరావు, విజయ్‌కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



ఖమ్మం సహకారనగర్: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



ఖమ్మంఅర్బన్: గురువులతో పూర్వ విద్యార్థులు



ఖమ్మంరూరల్: సమ్మేళనంలో రక్తసంబంధీకులు..

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం టీచర్ ట్రైనింగ్ కళాశాల(డైట్ కళాశాల) 2003–2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి స్మృతులను నెమరవేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు విష్ణుమూర్తి, మల్లేశం, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఖమ్మంఅర్బన్: ఖమ్మం శాంతినగర్ పాఠశాల 1975–1976 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం నగరంలోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాలులో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు ప్రభాకర్ రెడ్డి, గుర్రం ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్ ఉన్నారు.

రక్త సంబంధీకుల సమ్మేళనం...

ఖమ్మంరూరల్: మండలంలోని చింతపల్లికి చెందిన రక్త సంబంధీకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పగిళ్ల పెదవీరయ్య, అప్పమ్మ సంతానమైన ఆరు తరాల వరకు ఉన్న 250 మంది కుటుంబ సభ్యులు ఒక చోట చేరి ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.